# నినాదం

సోమవారం 23 మార్చి 2026

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం


## క్రీడలతో మానసిక ఉల్లాసం

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి**

**క్రీడాలతో స్నేహభావం ఐక్యత పెరుగుతాయి**

**నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**





**చేవెళ్ల మార్చ్ 22 (నినాదం):** క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహభావం ఐక్యత పెంపొందుతుందని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ సూచించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామ నివాసి కీర్తిశేషులు, లింగం గౌడ్ జ్ఞాపకార్థం, వారి కుమారుడు, శంకర్ గౌడ్ ఏర్పాటుచేసిన మెమోరియల్ టోర్నమెంట్ ఫైనల్ కి ముఖ్య అతిథిగా హాజరైన రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుదు,(టి యు ఎఫ్ ఐ డి సి ) చైర్మన్ శ్రీ చల్ల నరసింహా రెడ్డి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్, రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ పాల్గొని బహుమతులు అందేజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువతను ప్రోత్సహించాలనే లక్ష్యంతో క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరిగిందన్నారు .పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారు కూడా క్రీడా స్ఫూర్తితో పోటీల్లో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజంగా జరుగుతుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య, చేవెళ్ళ లేబర్ సెల్ అధ్యక్షులు వసీం, మాజీ సర్పంచ్ సత్య నారాయణ , శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి , గ్రామ అధ్యక్షులు శ్రీ శైలం , వైస్ చైర్మన్ , చిలుకూరు రాజు , విఠల్ యాదవ్, గ్రామ పెద్దలు సోదరులు , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

## అబ్బురపరిచిన నవీన ఆదర్శ విద్యార్థుల నృత్యం

**చూపరులను ఆకట్టుకున్న విద్యార్థులు**



**కొడంగల్, మార్చి 22(నినాదం) :** కొడంగల్ పట్టణంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానము లో అంగరంగ వైభవంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో నవీన ఆదర్శ విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శన చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. కొడంగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉషారాణి రాజేందర్ దంపతులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి లక్ష్మీ వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వలిగొండ, మార్చి 22 (నినాదం):** మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన పత్తేపు యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా అడుగులకు మడుగులోతున్న మోడీ

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**




**మిర్యాలగూడ మార్చి 22 (నినాదం ) :** సామ్రాజ్యవాది అయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేడు ఇరాన్ దేశంపై జరిగే యుద్ధాన్ని ఆపాలంటూ భారత ప్రధాని మోడీ పార్లమెంటులో తీర్మానం కూడా ప్రవేశపెట్టకుండా ఆయన అడుగులకు అడుగుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధమారణ కాండ వల్ల ఆయిల్ సంక్షోభం, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు కోలుకోలేని స్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి వ్యతిరేకించిన ట్రంప్ తన ఆధిపత్య ధోరణి మానుకోవడం లేదని అన్నారు. ఇదెలా ఉండగా భారత ప్రధాని మోదీ వెనిజులా దేశ పర్యటనకు వెళ్లి అక్కడ అమెరికా జరుపుతున్న యుద్ధాన్ని ఖండించలేదని ఇది శాంతికి భంగం కలుగుతుందని వారు తెలిపారు. దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే విధంగా మోడీ వ్యవహారం ఉన్నది అన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంపర్తి చి,దాన్ని 200 రోజులు ఉపాధి కల్పించాల్సి ఉండగా 120 రోజులకు తగ్గించిందన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కులను బాగా చేయు విధంగా నాలుగు కార్మిక కోర్టులుగా పెట్టి వారిలో అభద్రత కల్పించారు అని అన్నారు. సమావేశాల్లో పాల్గొన్నా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రం లో ఉన్న పాలకులు ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని దీన్ని ఏమాత్రం సహించ బోమని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తా మన్నారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఉందని పేదలకు ఇచ్చిన వాగ్దానాలు చేయటం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు జరిగినప్పుడే అన్నా రు. నల్లగొండ జిల్లా ఉద్యమాల జిల్లా అని భూస్వాగులకు అ నేకు ఉద్యమలు జరిపి ప్రజాదరణ పొందిన జిల్లా అని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నా రీ ఐలయ్య, చిన్న పాప లక్ష్మీనారాయణ పాలడుగు నాగార్జున, వీర పెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సిఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించిన ఎమ్మెల్సీ శంకర్



**మిర్యాలగూడ మార్చి 22(నినాదం):** సిద్ధిపేట జిల్లా నర్మేట గ్రామం నుండి వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మొదటి విడత నిధుల విడుదల, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రైతులను ఉద్దేశించి ప్రసంగాన్ని ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించగా మిర్యాలగూడ రైతు వేదిక నుండి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఏడిఏ డి.సైదానాయక్, ఉద్యానవన శాఖాధికారి నసిమామెహరిన్ వీక్షించారు. ఏఈఓలు రమేష్, షఫీ, గోపి, జ్యోతి, అఫ్రీన్, మండల సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## సొంత డబ్బులతో హామీల అమలుకు కృషి


**సొంత నిధులతో సీసీ రోడ్డు వేయించిన మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్త**



**చేవెళ్ల మార్చి 22 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల సమయంలో 9వ వార్డులో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆది వారం సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త స్వంత డబ్బులతో రామాలయం ముందు సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి(చేవెళ్ల మాజీ సర్పంచ్), తాళ్లపల్లి నర్సింలు, మంగలి కల్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, వార్డు ప్రజలు ఉన్నారు.

## పేదలకు సొంతింటి కల సహకారం చేయడమే, ప్రభుత్వ లక్ష్యం

**కౌన్సిలర్ కళ్యాణి, యాదగిరి**



**చేవెళ్ళ మార్చ్ 22 (నినాదం):** పేదలకు ఇల్లు కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని 18వ వార్డు కౌన్సిలర్ కళ్యాణి యాదిగిరి పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో నాగని స్వప్న-రాములు దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముహూర్తం కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కళ్యాణి యాదిగిరి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు అందిస్తోందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇది గొప్ప అవకాశమన్నారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొయ్యూర్యరులో రైతు ఉత్సవాలు

**రైతు భరోసా నిధుల విడుదలకు వీడియో కాన్ఫరెన్స్**

**జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపు రావు**

**మండల వ్యవసాయ అధికారి బి. శ్రీజ**



**మల్హర్, మార్చి 22 (నినాదం):** ప్రజాపాలనలో భాగంగా. నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలు సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, అన్నదాత లకు రైతు భరోసా నిధులు విడుదల చేసిన నేపథ్యంలో, కొయ్యూరు రైతు వేదికలో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపు రావు , మండల వ్యవసాయ అధికారి బి. శ్రీజ, పాల్గొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే రైతు భరోసా నిధుల ప్రయోజనాలను వివరించారు.కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, వాళ్లెంకుంట సర్పంచ్ బొమ్మ రజిత, రమేష్, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, కొండంపేట సర్పంచ్ జ్యోత్స్న ,సరీన్ రావు, ఏఈఓ అనూషతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యతోనే వ్యక్తిత్వ వికాసం

**చేవెళ్ల మండల ఎన్ ఎస్‌యుఐ కమిటీ సభ్యులు ఎండి సమీరుద్దీన్**



**చేవెళ్ల, మార్చ్ 22( నినాదం):** విద్యతోనే, పరిజ్ఞానం వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ విద్య యొక్క ప్రాధాన్యత ను గుర్తించాలని ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు ఎండి సమీరుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం నినాదం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖలో చేస్తున్న సమూల మార్పుల వల్ల విద్యార్థులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. బడ్జెట్ లోనూ విద్యా శాఖ కు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, సకల సౌకర్యాలతో ఉచితంగా అందిస్తున్న విద్యను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

**సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్**



**భీమదేవరపల్లి, మార్చి 22 (నినాదం):** గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈనెల 24న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మాట్లాడుతూ, వరంగల్, భూపాలపల్లి, రంగారెడ్డి జిల్లాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్న నేపథ్యంలో కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. భూమిలేని పేదలందరికీ భూములు పంచాలని, గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రాంతాల్లో నివసించే ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరావాలని ఆదరి శ్రీనివాస్ కోరారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్లడి**




**ఆర్మూర్, మార్చి 22(నినాదం):** ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ప్రతి బడ్జెట్ లోసంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున, 5 సంవత్సరాలకు లక్ష కోట్లు కేటాయించి, బిసి వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి పథకాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పి,సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి విద్య, ఉద్యోగ, వైద్యం, రాజకీయాల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు బీసీలను పూర్తిగా నిర్వీర్యంగా చేసిన ఘనత కాంగ్రెస్ దేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసారు. రిజర్వేషన్ అమలుకేంద్ర ప్రభుత్వ అధీనములో ఉన్నప్పటికీ, అసెంబ్లీలోబీసీ రిజర్వేషన్ తీర్మానం చేయించి, కేంద్ర ప్రభుత్వానికి అట్టి తీర్మానాన్ని పంపించి, అఖిలపక్షం నాయకులను తీసుకువెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయకపోవడం, బీసీల పట్ల కాంగ్రెస్కు చిత్తశుద్ధి లేదనేది తేటతెల్లమైందన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉన్న రాష్ట్ర బడ్జెట్, బీసీల సబ్ ప్లాన్, రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు చేయకపోవడం, బీసీల పట్ల చిత్తశుద్ధి లేదనేది, అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, బీసీలను అవమానపరిస్తే చూస్తూ ఊరుకోరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనం ఉన్నప్పటికీ 56% ఉన్న బీసీ జనాభా కు 12,511 రూపాయలు కేటాయింపులు చేసి, మరోసారి కాంగ్రెస్ మోసం చేసి చేతులు దులుపుకొని మమ అనిపించారని వారు విమర్శించారు. అధికారం లోకి వచ్చి 3 వ బడ్జెట్ వరకు కూడా మీరు యిచ్చిన హామీలు నెరవేర్చలేదు, మరీ ఎప్పుడు నెరవేర్చుతారు అని ప్రశ్నించారు. మాయ మాటలతో బీసీలను మోసం చేస్తూ, మరో రెండేళ్లు అధికారం చలాయించుకొని, మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్ర పన్నుతూ, అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని, కాగా బీసీలు మాత్రం చైతన్యం చెందారని, రిజర్వేషన్ల అమలుకు ఎస్సీ ఎస్టీ ప్రజలు సైతం మద్దతు అందిస్తున్నారని, బిసి రిజర్వేషన్ అమలు చేయకుంటే, వచ్చే ఎన్నికల్లో బీసీలు, ఎస్సీ ఎస్టీలు టిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్కు గుణపాఠం చెప్తారని, కాంగ్రెస్ అడ్రస్సు గల్లంతు అవుతుందని ఆయన అన్నారు. బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు కానీ, ఫీజు రీఎంబర్స్మెంట్ గాని బడ్జెట్లో కేటాయించకపోవడం, బిసి విద్యార్థులు సైతం కాంగ్రెస్కు గుణపాఠం చెప్తారనీ, బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమంగా మారుతుందని, నామరూపాలు లేకుండా కొట్టుకుపోతుందన్నారు. బీసీలను కాదని మరో రెండున్నర సంవత్సరాల పాలన కొనసాగించి, ముందస్తు ఎన్నికలకు వెళుదామని అనుకుంటే, అది మీ భ్రమ మాత్రమేనని ఆయన ఎద్దేవ చేశారు. అధికారంలోకి మళ్లీ వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిన, అవి అమలు చేయదని ప్రజలకు తెలిసిపోయిందని, ఒకవేళ అమలు చేసిన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు, బీసీలకు మద్దతు పలుకుతున్న ఎస్సీ ఎస్టీ, కాంగ్రెస్కు ఎన్నికల్లో గల్లంతు చేయడం ఖాయమన్నారు. విద్య,ఉద్యోగ, రాజకీయశీలో 42% అమలు చేయక పోతే వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా ప్రభుత్వానికి గుణ పాఠం చెప్పాలో చెప్పి తీరుతారు. అందుకు నిదర్శనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 17.33% రిజర్వేషన్ ప్రకటించి, ఎన్నికలు నిర్వహిస్తే గ్రామ సర్పంచ్ లుగా గెలిచినది 52%, బీసీ లేనని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 61% మున్సిపాల్ ఛైర్ పర్సన్ లుగా విజేతలుగా నిలిచింది బీసీలను ఇప్పటికైనా బీసీల సత్తాను, గుర్తు ఏరుగాలన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి కైనా బీసీల గురించి ఆలోచించాలని,తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీలకు భయపడి తాయిలాలు అందిస్తే, బీసీలు ఇంటింటికి తిరుగుతూ థాయిలాలు తీసుకోండి, కాంగ్రెస్కు ఓటు వేయకండి, కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా గుణపాఠం చెప్పాలంటూ ప్రచారం చేసి కాంగ్రెస్ అడ్రస్సు రాష్ట్రంలో గల్లంతు చేసేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లకు ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలుమద్దతు పలకడం అభినందనీయమని, ఎస్సీ ఎస్టీ బీసీ కాంగ్రెస్ అడ్రస్ గల్లంతే చేసేందుకు కంకణ బదులుగా కట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జరం గంగాధర్, మోర్తడ్ మండల కార్యదర్శి వెంకటేష్ గౌడ్, తదితరులు,పాల్గొన్నారు.

